# ఉత్తరవాహిని

## జలంధర

బస్సు దిగి ఆ ఊళ్లో అడుగు పెట్టగానే...కృష్ణా జలాల మీద నుంచి గాలి ... ఆ సువాసన...పున్నాగపూలు, గంధం, విబూది కలిసి వీచే గాలి. ఒక్కసారి గుండె నిండా పీల్చుకున్నాడు కృష్ణారావు

'ఆ గాలి, ఆ నీరు మేను సోకంగానే' దేవాలయం గంటలు...ఇంకా ప్రాభాతం కళ్లు తెరవలేదేమో గుడిమీద మబ్బు ఒత్తిగిలి నిద్రపోతున్నట్లుంది.

మెల్లిగా నడుస్తూ గుడిదగ్గర ఒక్క క్షణం ఆగి కళ్లు మూసుకుని మళ్ళీ అడుగు వేశాడతను. ఇంకా టౌను కాబోతున్న పల్లెటూరులాగానే వుంది అమరావతి ఆ రోడ్డుకు రెండు పక్కలా అరుగులున్న ఇళ్లు...వాటికెదురుగా గెస్ట్ హౌస్‌లు.

అతను ఆఫీసు పనిమీద వచ్చాడు. క్వార్టర్స్‌లో సర్దుకున్నాడు. ఆ గదులకు అన్నీ కాషాయరంగు కర్టెన్స్... తమాషాగా అనిపించాయి.

"బాబూ! ఇక్కడ బౌద్ధమతం మీటింగు జరిగింది. ఇప్పుడు మీరున్న గదిలోనే దలైలామాగారుంది. మత గురువు దిగారు. అప్పుడు ఈ కర్టెన్లన్నీ ఈ రంగు మార్చారు...చెప్తున్నాడు వాచ్‌మెన్.

చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది అతనికి. తనకూ, ది గ్రేట్ దలైలామాకు ఒకటే గది. ఈ కొత్తరకమైన జీవన విధానం మనుష్యుల మధ్య గీతలు చెరిపేస్తోంది. సామాజిక స్థాయిలో సరే...కానీ మానసిక స్థితి?!

స్నానం చేసి, వాకిట్లో జల్లిన కళ్లాపి ముగ్గుల మీదుగా కృష్ణ ఒడ్డుకు వెళ్లాడు. మౌనంగా గుండెల్ని నీరుగా మార్చి బండరాళ్లపైగా ప్రవహిస్తోంది కృష్ణమ్మ. అక్కడక్కడ రాళ్లు...నిర్లిప్తతకు రూపాంతరాల్లా...ఎత్తైన బండ మీద కూర్చున్నాడతను...అమరావతి అనగానే అతనికి గుర్తుకు వచ్చే భావన ఒకటే భ్రమర.

"ఆ అబ్బాయిని ఎందుకు చేసుకుంటున్నావు?"

"ఎవర్నో ఒకర్ని చేసుకోవాలిగా......"

"అతను నచ్చాడా నీకు?"

"అంతే కాదు...పరవా లేదు...నాన్నకు నచ్చాడు..."

"అతని అభిప్రాయాలూ అవీ..."

"అరగంట పెళ్లి చూపుల్లో అభిప్రాయాలేమిటి?" తీసిపారేసినట్టు అన్నది భ్రమర

"మరి నీకు కొన్ని ఊహలు...ఇలాగే ఒక వ్యక్తి కావాలన్న భావం..."

ఆశ్చర్యపోతూ సందేహంగా అన్నాడు.

"ఏమీ మొదట్నుంచీ నేను అలా అనుకోవడం లేదు. నేను సర్దుకుపోగలననుకుంటున్నాను. "ఆ గొంతులో పలికేది రాజీపడడమా? అతి తెలివితేటలా?

"అతనికేమన్నా అలవాట్లు...నీకు నచ్చనివి?"

"ఆ! ఈ కాలంలో మనం ఎవర్నీ 'ఇదేమిటి?' అని ప్రశ్నించలేం? అంతా కలగాపులగం...అయినా వివేకానందుడిలా వుండే వ్యక్తే వున్నా...అతనికి పెళ్లి అక్కర్లేదు..."

"నీకు ఇలాంటివాడే కావాలన్న ఐడియా లేదా?"

అతని ప్రశ్నలో నిస్పృహో, నిరాశో తెలియకుండా అడిగాడు.

"ఇల్లాంటి వాడు అంటే? తెలియదు...గవాస్కరు, మేఖేల్ జాక్సన్, యండమూరి హీరో, గ్వాలియర్ సూటింగ్ అడ్వర్టయిజ్‌మెంట్ అబ్బాయి...ఇలా ఎలా చెప్పగలం?!" తల ఎగరేసి పొడుగాటి జడ చటుక్కున వెనక్కేస్తూ అన్నది భ్రమర. ఆరోజు అతనికనిపించింది. కేవలం తన మూగ ప్రేమ, ఆరాధన ఈ పిల్లపట్ల ఎక్కువై గొప్పగా అనిపిస్తోందేమో కానీ, నిజంగా మామూలు ఆడపిల్లేనేమోనని......

గంభీరత, స్ఫూర్తి, కచ్చితం, పరిణతి...ఇవన్నీ వున్న ఈ అమ్మాయి కూడా జీవితంలో చాలా ముఖ్యమైన పెళ్లి అనే ఘట్టాన్ని మామూలుగా, సామాన్యంగా ఎలా తీసుకోగలుగుతోంది?!

"నువ్వు ఊరెళ్లిపోతున్నావుటగా......" ఆలో చిస్తూ అన్నది.

"ఆ! నీ పెళ్ళికి కూడా రాలేనేమో...ఇదుగో నా బహుమతి. "

గాలిబ్ గీతాలు... చెయ్యి చాచింది. "ఏదీ" అంటూ... ఎర్రటి గాజుల గలగల...గోరింటాకు వేళ్ళు ఎర్రగా.

నవ్వొచ్చింది కృష్ణారావుకు.. అందుకే గాలిబ్ అని వుంటాడు. "నీ చేతి ఎర్రదనం గోరింటాకుది కాదు... నీ కుసుమకోమలమైన చేతుల్తో నా గుండెల్ని చీల్చినప్పుడు అంటిన రక్తారుణిమ అది."

"ఏమిటి రాస్తున్నావు"... కొటేషనా?!" కుతూహలంగా అడిగింది.

"ఏం లేదు...ఇదుగో నీకు మంగళప్రదమైన వైవాహిక జీవితం కాంక్షిస్తూ" అతని గొంతులో జీర.

గమనించనట్టు పుస్తకం విప్పింది.

"కొన్ని నియమాల కోసం పోరాడ్డం తేలిక వాటికి కట్టుబడి జీవించడం కంటె" ఆ అక్షరాల వెనకాల తెలియని సన్నటి కచ్చ, అసూయ, ఆవేశం వున్నాయేమో...ఏదో తగిలినట్టు చటుక్కున తలెత్తి చూసింది.

"వస్తాను..." బైటకు వచ్చేశాడు కృష్ణారావు.

ఆ గడప దాటే కాదు...అమరావతి దాటే...... మళ్లీ ఇప్పుడు ఆఫీసు పనిమీద.

ఎంతో తెలివిగలది, గొప్పది అనిపించేది భ్రమర... ఆ సంబంధం అలా ఒప్పుకుని అందర్నీ ఆశ్చర్యపరిచింది.

"అందం ఉద్యోగం చాలవా? సంసారం చేసుకునే ఆడదానికింకేం కావాలి? మొగాడు... అంతే..." ఇవి భ్రమర బామ్మ అంటే అర్థముందేమో కానీ భ్రమర మాటల్లోనూ అదే ధ్వని మరి!




ఆ తరవాత ఆలోచించకుండా పెళ్లి చేసుకున్నాడు కృష్ణారావు. 'అందరు ఆడవాళ్లూ ఒకటే' అను కుంటూ... ఆ అమ్మాయి, ఆమె తరఫువాళ్లు వాళ్ల ఆస్తులు, సారెలు, నగలు, ఎకరాలు మాట్లాడుతూంటే, ఆమె అహం మీద దెబ్బ తీయడానికో, తన అహం తృప్తి పడడానికో.

"నేనేదో తప్పనిసరై నిన్ను చేసుకున్నాను కానీ, నేనొక అద్భుతమైన అమ్మాయిని ప్రేమించాను..." అని చెప్పేశాడు.

ఆశ్చర్యంగా చూసింది భార్య మొదట. కానీ ఆ తరవాత అతను తెచ్చే మూడు వేల జీతం, స్టీలు సామాన్ల వీట్లూ శాశ్వతం. మిగతా ప్రపంచం, ముఖ్యంగా భావుకుల ప్రపంచం అంతా అశాశ్వతం అని వ్యాఖ్యానం చేసే మనిషి కాబట్టి అతనికి అహమూ లేదు. విసర్జనా లేదు. పెద్ద రగడ జరుగుతోంది. ఇద్దరు ముసలమ్మల మధ్య ఎదుటి అరుగు మీద.

నవ్వుకున్నాడు కృష్ణారావు. కాలం మారినా వాళ్లు మారలేదు. ఆ నాటినుంచీ కనిపించక, వినిపించక దారిన పొయ్యే వాళ్లను పలకరించడం, పలక్కపోతే దుమ్మెత్తి పోయడం అలవాటు వాళ్లకు. వాళ్ల వయస్సును నిర్ణ యించే పరిస్థితి దాటిపోయారిద్దరూ... వాళ్లొక తరానికి ప్రతినిధులు. అంతే.

అటు అడుగువేయబోయిన అతని భుజం మీద చెయ్యి పడింది. ఉలిక్కిపడి చూశాడు.

"ఎప్పుడొచ్చావోయ్..." శంకరం మాష్టారుగొంతు నిండా ఆప్యాయతే.

"కులాసావా మాష్టారూ!" ఆశ్చర్యం, ఆనందం రెండూ ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా కాళ్లకు వంగి దణ్ణం పెట్టాడు.

నవ్వాడాయన. భుజం మీద తుండు, లుంగీ... అదే మనిషి. నిరాడంబరమైన జీవన విధానంలో దాచిన నిజమైన వ్యక్తిత్వం అది.

"ఏమిటిలా?"

చెప్పాడు: "మా ఆఫీసరు వస్తున్నారు మాష్టారూ. వీలైతే మాతో రావాలి..."

"తప్పకుండా..." ఆ మాటా, ఈ మాటా మాట్లాడుతున్నారు. కృష్ణారావుకు అడగాలనిపించేది భ్రమర గురించి. కానీ, ఆయనకు చెప్పాలని లేదా?! భ్రమర ఆయన తమ్ముడి కూతురు. ఆయనకు మానస పుత్రిక.


"మీ బాచ్‌లో అంతా సెటిల్ అయ్యారయ్యా. రంగ ఒక్కడే ఇక్కడ ఉన్నాడు. ఆ... అన్నట్లు భ్రమర హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తోంది..." కావాలని, ఆలోచించి మాటలు తూచి దొర్లించినట్టు అన్నాడాయన. అర్థమైంది ఆ విషయం అతనికి. కానీ, ఏదో శ్లేష... అదేమిటి?!

ఆయనకు తెలుసు భ్రమర కృష్ణారావుకు ఏమిటో?! కానీ కులం, అన్నగారి చండ శాసనత్వం, వదినగారి ఆచారం, ఇవి కూడా తెలుసు. అందుకే అప్పుడూ బయట పడలేదు. కానీ, ఇప్పుడూ బయటపడడం లేదు. ఎందుకని?!

"రెడీగా వుంటాను. బైలుదేరేటప్పుడు చెప్ప..." వెళ్లిపోయారాయన.

క్వార్టర్స్ వెనకాల పెద్దపెద్ద గుండిగలతో వేన్నీళ్లు కాస్తున్నారు పనివాళ్లు. భగభగ ఎరుపు, బంగారం కలిగినట్టు మండుతోంది గాడి పొయ్యి. ఆ మంటే చూస్తూ ఆలోచిస్తున్నాడతను.

ప్రియమైన వ్యక్తి భావనకు కాలం, వస్తు నిర్ణయం, అర్థం ఇవన్నీ వుండవేమో... భ్రమర ఎప్పుడూ పెద్ద ఖరీదైన బట్టలు కట్టేది కాదు. కానీ విలక్షణత వుండేది. ఎరుపు, బంగారు రంగు కలిపిన చీర కట్టుకొని నీరెండలో ఆకుపచ్చ తోటల మధ్యగా వచ్చింది ఒక నాడు. ఆ భ్రాంతి ముద్ర పడిపోయింది అతడి మనస్సులో. ఇప్పుడు మళ్లీ...




'సిటీలో వుంటే ఇలా ఆలోచించవే. ఈ ఊరు ఒంటరితనం. జ్ఞాపకాలు, తీరిక... భ్రమరా! ఎక్కడున్నావు?!' అతడి ఆలోచన నిద్ర కూడ పోనివ్వలేదు.

పై ఆఫీసరుగారు రావడం. మర్యాదల హంగామాలు అంతా అయిన తరవాత శంకరం మాస్టారుతో బైలుదేరారు కార్లో.

ఆఫీసరుగారికి కొంచెం రసపిచ్చి వుంది. మాస్టారేమో వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా.

ఎత్తుగా వున్న దేవాలయం మెట్లు... తలెత్తి చూశాడు కృష్ణారావు. పూల బుట్టతో, జడ కుచ్చుల్తో, కనకాంబరాలతో పొంజేబు పట్టాలతో చరచర ఎక్కేసి, రొప్పుతూ ధ్వజస్తంభం దగ్గర ఆగేది భ్రమర. దేముడి సంగతి దేముడెరుగు. ఆమె రోజూ గుడికి వస్తుందనే భక్తుడయ్యాడు కృష్ణారావు.

"ఈ దేవాలయంలో అమ్మవారు దక్షిణ ముఖంగా వుందేమిటి?" ఆఫీసరుగారి ప్రశ్నకు ఆలోచనలు వెనక్కు వచ్చాయి.

"అవును... పునః ప్రతిష్ఠ చేసినప్పుడు జరిగింది. అసలు ఈ దేవాలయం ఎప్పుడు నిర్మించారో తెలియదు. పంచారామాల్లో తక్కిన దేవాలయాల్లా తూర్పు చాళుక్యుల కాలందేమో. ఇక్కడ దండయాత్రల వలన రెండుసార్లు పునః ప్రతిష్ఠ జరిగినట్టు శాసనాలున్నాయి" మాష్టారు చెపుతున్నారు.

దేవాలయంలో రుద్రాభిషేకం. గుడి దాటి పెరిగిన అమరేశ్వరుడికి ఆ పై అంతస్థులో కూర్చుని ఏకాదశ రుద్రాభిషేకం.

కృష్ణ ఒడ్డున చిన్న మండపంలో పచ్చిమిరపకాయల బజ్జీలు, పునుగులు అమ్ముతున్నారు. లాంచీ కోసం ఆ గట్టు మీద కూర్చున్నారు.

కృష్ణమ్మ మీదుగా అవతల ఒడ్డుకు లాంచీలో ప్రయాణం. ఎర్రటి ఎండ... అలవోకగా దూకేది భ్రమర లాంచీ మీద నుంచి. కృష్ణారావుకెందుకో మొదటి నుంచీ భయం నీళ్లంటే... గలగలా గడుసుగా చూస్తూ నవ్వేది భ్రమర.

కృష్ణ అవతల ఒడ్డున రేగుపళ్ల తోటలు. ఎర్రటి ఇసుకలో పరుగుపందెం.

"అసలు నాకెందుకింత ధైర్యం?"

"ఎందుకు భయపడాలి?"


"ఇంత అల్లరిపిల్లను ఎవరూ ఆపలేరా?" ముద్దుగా అడిగేవాడు.

"నా అంతట నేనే ఆగిపోతానేమో..." కృష్ణమ్మ భ్రమర రూపంలో సమాధానం చెప్పిందా అనిపించేది.

నిర్లజ్జగా బట్టలు మార్చుకునే ఆడవాళ్లను చూసి, 'వీళ్ల ఇల్లాళ్లు... తెలుగు సినిమాలను తిడతారు... ఇంతకన్నా భయంకరం ఇంకేమన్నా వుందా?" విసుక్కునేది.

ఎందుకిలా గుర్తొస్తోంది?... ఇన్నేళ్ల తరువాత, జీవితం ఎంతో చూసిన తర్వాత ఈ స్థిరత్వంలో ఎందుకీ చాపల్యం?!

"అమరావతి అన్న పేరు బౌద్ధులు పెట్టిందా?" ఆఫీసరుగారు అమరావతి నుంచి వెళ్లేలోపల ఒక థీసిస్ రాద్దామనుకుంటున్నారేమో... కానీ, పాపం కొందరిలో



ఈయనకు కేవలం ప్రశ్నలడిగే సరదావే కాదు, వినే ఓర్పు కూడా వుంది.

"కాదయ్యా అసలు పేరు ఏకద... తరువాత ధాన్య కటకంగా, ఆ తరవాత ధరణీ కోటగా మారింది.

ఈస్టిండియా వాళ్ళ ఉత్తర సర్కారులు వశం చేసుకున్నప్పుడు ధరణికోట ప్రతిష్ట పోయింది. చింతపల్లి జమిందారు వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు తన ఊరు వదిలి ఈ ధరణికోట వలస వచ్చి చుట్టూ ఊరు పెంచారు. ఆయన తన నివాసానికి వైజయంతి అనీ, తన ఉద్యానవనానికి నందనవనమని, తను ఇంద్ర సమానుడు కాబట్టి తన రాజధానికి అమరావతి అని పేరు పెట్టాడట. ఇది 1795-96 నాటి కథ..."

మధ్యాహ్నం భోజనాల తరవాత ఆరామాలు చూశారు. కారు వైకుంఠపురం వైపు వెడుతోంది.

కింద దేవాలయం... కానీ శిథిలాలయం... చుట్టూ పడిపోతున్న గోడలు, చెక్కి పడేసిన లెక్కలేనన్ని శివ లింగాలు. చిందరవందరగా వున్న శిల్ప సంపద. ప్రాచీనమైన మెట్లకు అటుపక్క ఆకుపచ్చ చీకటిలాంటి అడవి.

అడవి దారిగుండా కొండ ఎక్కారు. వాళ్లకు వాలు గడుగులు ముందే వున్నాడు పూజారి. సాక్షాత్తు విష్ణు స్వరూపుడిలా వున్నాడు. దారిద్ర్యం, చిరిగిన పట్టు పీతాంబరంలో కనిపిస్తోంది కాని, ఆయన ముఖంలో లేదు. భగవంతుడిని అవసరానికి కాక, ఆయనే సర్వస్వం అని నమ్మిన మనిషిలా వున్నారు.

ఎక్కడో కొండ చరియలో వెలిసిన దేముడు.

ప్రతి రోజు నిత్యార్చనకు ఇన్ని మెట్లూ ఎక్కుతాడాయన. గదంతా పాడుబడుతున్నట్టుంది. అక్కడి ముఖ ద్వారం గుండా కనబడుతోంది ఒక అద్భుత దృశ్యం.

ఇసక తెన్నెలు కుచ్చెళ్లుగా 'ఉత్తరవాహిని' కృష్ణ.

'ఇల్లా ఇంకెక్కడా కృష్ణ మనకు దర్శనమివ్వదు. అద్భుత దృశ్యం. సప్తపది దృశ్యకావ్యం ఇక్కడే రూపు దాల్చింది.'

అర్చన... ప్రసాదం.

గాజుల చేత్తో ఎత్తైన కొండ చరియపై కూర్చుని కొబ్బరికాయ కొట్టే భ్రమర తన చుట్టూ సామ్రాజ్యాన్ని పర్యవేక్షిస్తున్న అమ్మవారిలా వుండేది... వద్దన్నా జ్ఞాపకాలు.

"నువ్వేం మాట్లాడవేమయ్యా!" ఆఫీసరుగారు ప్రసాదం పెడుతూ సాగదీశారు.

**బస్సు గోల**

*స్కూలు బస్సులో ఇద్దరు ఎల్.కేజీ పిల్లలు మాట్లాడుకుంటున్నారు.*

*"అబ్బ... ఈ గోల భరించలేకుండా వున్నాను, ఎంత గోలగా వుంది!"*

*రెండో కుర్రవాడు*

*పరవాలేదు, నాకు అలవాటు అయిపోయింది. మా నాన్న వారం, వారం మా ఇంట్లో ఫ్రెండ్సుకి పార్టీ ఇస్తూ వుంటాడు, వాళ్ళు ఇలానే గోల చేస్తూ వుంటారు!*

—ఇ.వి.రమణ

నవ్వేసి ఊరుకున్నాడు కృష్ణారావు... తన ఆలోచనలన్నీ మాటల రూపం దాలిస్తే, అమరావతే భ్రమరగా మారిపోదూ! తననే పరీక్షగా చూస్తున్నాయి శంకరం మాస్టారు కళ్ళు.

కిందికి వచ్చారు. గుడి కానుకుని కూలిపోతున్నట్టున్న పెంకుటిల్లు ఇంటిపైకి పాకిన గుమ్మడి తీగను సర్దుతూ దిగివచ్చాడొక నల్లటి వ్యక్తి. వాకిట్లో నులక మంచం... పక్కనే ఎవరో మనిషి మిడిగుడ్లు, స్థూలకాయం... ఉప్పు చేపల వేయిస్తోంది.

మాస్టారు కారు ఎక్కకూడా, అతణ్ణి చూసి మళ్లీ




సెక్స్ హాస్పిటల్

దాంపత్యలోపము —సుఖవ్యాధులు-సంప్రదించండి!

**DISAPPOINTED IN MARRIED LIFE & FOR VENEREALS**

**Consult: Phone. 63753**

డాక్టర్ **A.పూర్ణచంద్రరావు**

N.D.F.N.F.U. (CEYLON), R.A.M.P

మ్యూజియం రోడ్ గవర్నర్‌పేట

విజయవాడ — 2

*బ్రాంచీలు:*

డాక్టర్ **A.V.రమణ** B.A.M.S.,
కోటగుమ్మం సెంటర్,
రాజమండ్రి — 1

డాక్టర్ **A.S.ప్రకాష్,** B.A.M.S.,
కొత్తశాలిపేట రోడ్, సూపర్ బజార్ ఎదురుగా,
విశాఖపట్టణం

SHAH ADS.

## పరిస్థితిలో...

*వికలిగిన 6 అయిదు గంటలు క్యూలో కష్టపడి వెంకటేశ్వరస్వామిని దర్శించి తమ కోర్కెలు విన్నవించుకుని భార్యాభర్తలు తిరిగి వచ్చారు.*
*భార్య: "నేను స్వామిని మట్టిగా కోరుకున్నాను, మీరు ఏం కోరుకున్నారు?"*
*భర్త: "నేను... స్వామీ! నా భార్య కోరుకున్న కోర్కెలను తీర్చే పరిస్థితిలో నన్ను వుంచు స్వామి అని కోరుకున్నాను!"*

—ఇ.వి.రమణ

వెళ్లి పలకరించారు. అతను నిర్లక్ష్యంగా నడుము మీద చెయ్యి పెట్టుకుని, సిగరెట్టు తాగుతూ సమాధానం చెపుతున్నాడు. వెగటుగా అనిపించింది కృష్ణారావుకు.

కార్లో వచ్చి కూర్చున్న మాస్టారు కళ్లల్లో నీటి తెర.

"ఎందుకు" అని అడగలేదు కృష్ణారావు. అది సమయం కాదు.

ఆఫీసరు గార్ని పంపించి కావాలనే ఆగిపోయారు కృష్ణారావు. మాస్టారుతో కలిసి మర్నాటి సాయంత్రం కృష్ణ ఒడ్డున వెళ్లి కూర్చున్నాడు.

"మాస్టారు..." తలవంచుకునే అన్నాడు కృష్ణారావు. అది మామూలు పిలుపే, కానీ అందులో లక్ష ప్రశ్నలు.

"తెలుసు కృష్ణా! నువ్వు అడగబోయే ప్రశ్న... భ్రమర గురించి మాట్లాడరేం అని. దానికి జవాబు..." కొంచెం ఆగారు మాస్టారు. ఆయన గొంతులో మాటల్ని ఉచ్చరించడానికి కావలసిన శక్తిని కూడదీసుకునే ప్రయత్నం వుంది.

"ఇందాక కారు దిగి నేను పలకరించి వచ్చానే... అతడు మా అల్లుడయ్యా. భ్రమర మొగుడు..."

"మాస్టారూ" అతడి గొంతులో ప్రశ్నార్థకానికి అతీతమైనదేదో పలికింది.

"అవును" అతని పక్కనున్న ఆ మనిషి ప్రస్తుతం అతని భార్య..." తల మీద ఏదో పెట్టి మోదినట్లైంది అతనికి. అతని రూపం కళ్లల్లో మెదిలింది. ఇతను... ఇతను భ్రమర భర్తా?

అంతకన్నా ఆశ్చర్యం భ్రమర సౌందర్యం, సౌకుమార్యం తెలిసిన ఈ వ్యక్తి ఆ బురద మనిషితో కాపురం వెయ్యడం.

"భ్రమరేమైంది మాస్టారు?" 'చచ్చిపోయిందా?' అన్న ప్రశ్న వినిపించిందేమో కంగారుపడ్డారు మాస్టారు.

"ఏమౌతుంది? ఉద్యోగం చేస్తోంది హైదరాబాద్‌లో"

"అసలిలా ఎలా?"


"ఖర్మ కృష్ణా! అంతస్తులు ఆర్థికమైనవి మాత్రమే కావయ్యా. మానసిక స్థాయి మేధస్సులో తేడాలు కూడా వుంటాయి. దురదృష్టం — ఆ విషయం గ్రహించుకోం మనం. భ్రమరను ఎంతమంది కావాలనుకున్నారు? అందరిలాగే మామూలుగా సంబంధాలు వెతికారు. పెళ్ళినాడు ఇతను బాగానే వున్నాడు పసుపు బట్టల్లో. ఆ తరువాతే రంగులు బైటపడ్డాయి.

'అతనికి భ్రమర, దాని అందం, తెలివి, చదువు వాటిల్లో ఏవీ అర్థం కావు. పైగా అసూయ. అసలు అతని దృష్టిలో ఆడది, దాని స్థాయి అని కొన్ని అరలున్నాయి. అవి దాటిపోయిన భ్రమరను భరించలేక ఇన్ఫీరియారిటీతో కొట్టేవాడు. మనం ఎప్పుడూ వినని భయంకరమైన భాషతో తిట్టేవాడు. ఏ కులాన్ని చూసి మా అన్నయ్య మోజుపడ్డాడో, ఆ కులానికుండే ఏ అలవాటూ లేదు అతనికి." వినలేకపోతున్నాడు కృష్ణారావు. వినకుండానూ వుండ లేడు. భ్రమరను ఆ స్థితిలో...

"సంసారం నిలబెట్టుకోడానికి తనను తాను ఎంత చంపుకుందో నాకు తెలుసు కృష్ణా... అలా రోగం కూడా తెచ్చుకుంది.

కానీ సూర్యకాంతిని గుప్పెట్లో దాచలేం కదా... ఇంట్లో నరకం భరించలేక ఉద్యోగం, రిసెర్చి ప్రారంభించింది. దాన్ని జనం గుర్తించారు. దాని కోసం వచ్చే ప్రొఫెసర్స్, గొప్పవాళ్ళు, మేధావంతులు వాళ్ళను చూస్తే ఇతనికి, ఇతని తల్లిదండ్రులకు గొంగళి పురుగులు పాకినట్టుండేది..."

"అయినా సంసారం ఇలా..." కృష్ణారావు నసుగుతూ అన్నాడు.




"ఏమిటి సంసారం కృష్ణా! ఏది? అది శారీరకంగా పడ్డ హింస ఇంతా అంతా కాదు. దాని ఎదురుగా ఆడవాళ్ళను తెచ్చేవాడు. దానిచేత పనులు చేయించేవాడు. అమ్మవారు తల్లిలా వుండే దాని శరీరం రోగాల పుట్ట అయిపోయింది." నోటికి కొంగు అడ్డం పెట్టుకుని బావురుమన్నారు మాస్టారు.

తలెత్తి ఆయన వంక చూడలేకపోతున్నాడు కృష్ణారావు. "ఆఖరికి ఇంట్లో పనికి కుదిర్చిన పని మనిషితో దానెదురుగా సంబంధం పెట్టుకున్నాడు. చిన్న వరండాలో కొంగు వేసుకుని పడుకునేది పిచ్చితల్లి. నోరెత్తేది కాదు... చేసికుంటావు ఈ న్యూసెన్స్?!

మామూలు ఆడపిల్ల... దాని మొగుడికి చాకిరి చేసి, వండి పెట్టి పడుండాల్సిన పెళ్ళాం. అది వజ్రంలా ప్రకాశిస్తానంటే పాతేస్తారు కానీ, వెలుగు చూడనివ్వరు. ఇది భ్రమర కోసం ప్రత్యేకించిన పట్టం కాదు."

"అయినా, ఇతను ఈ ఊరికి ఇంత దగ్గరగా..."

"అదొక శాడిజం. కావాలని ఉద్యోగం వేయించుకుని ఈ ఊరు వచ్చాడు. కాని వాళ్ళందరికీ అవమర్యాద జరగాలని. ఏమిటయ్యా అని అడిగాను అక్కడికి.

" ఇది చెప్పిన మాట ఏంటుంది. కొత్తే పడుం సంసారం కూలిపోకూడదని కదూ..." అగారు అయన.

"అయినా, దాని ప్రయత్నం ఫలించలేదు. పెళ్ళి పేరుతో బయలయ్యా జరిగేవి... ఒక రోజు దానికి డాక్టరేట్ వచ్చిందని ఇంట్లో పార్టీ పెట్టుకున్నది.

అతిథులంతా వచ్చే సమయానికి "భ్రమర నీతి లేనిది. భరించలేని ఆడది కాబట్టి, దానికన్నా వెయ్యి రెట్లు గుణవంతురాలైన పని మనిషిని తీసుకుని వెళ్ళిపోతున్నా"నని హాల్లో పెద్ద పెద్ద అక్షరాలతో రాసి, అతికించి వెళ్ళిపోయాడు. భ్రమర స్థితి ఇక ఆలోచించు..."

ఏమిటి ఆలోచించేది? సెల్ఫ్ పిటీ అంటూ అసహ్యం భ్రమరకు... ఎంత తెలివిగలది. ఏ పరిస్థితిలో కూడా అడ్జస్ట్ అవగలననుకున్నది. కానీ నైచ్యం తట్టుకోవడం ఎంత కష్టమో అర్థమవలేదు ఆ పిచ్చిపిల్లకు. ఎంత కఠోర శిక్ష? ఎంత అవమర్యాద. అయినా. ఆ రోజా పువ్వును ముట్టుకున్న చేత్తో...

అదే అన్నాను మాస్టారితో

కాస్సేపు మౌనంగా వుండిపోయారాయన.

చీకటి... చీకటిలో కృష్ణమ్మ... జివ్వున వల్లగాలి.

"ఆలోచించు కృష్ణా! భ్రమర గొప్పదే? ఎవరికి?! నీకూ, నాకూ... కానీ, వాళ్ళ అమ్మకూ నాన్నకూ

టుంది. కమ్మగా వండి పెడుతుంది. ఇంతకన్నా నీ కూతురు సుఖపెడుతుందా? అని పచ్చిగా అడిగా డయ్యా" ముఖానికి ఉత్తరీయం అడ్డం పెట్టుకుని బావురు మన్నారు మాష్టారు.

"ఆయన దుఃఖానికి అర్థముంది. భ్రమరను బిడ్డలా పెంచారు. కానీ బతకలేని బడిపంతులు. ఆ పిల్ల పెళ్ళి తని ష్టమొచ్చినట్టు చెయ్యడానికి ఆర్థిక స్థోమత, సాహసం లేక జరిగిన బలిదానాన్ని చూస్తూ ఊరుకున్నారు.

"మరి భ్రమర ఎలా?" ఏదో అనబోయాడు కృష్ణారావు.

"ఏం చేస్తుంది? ఉద్యోగం చేస్తోంది. ఇతడికి, అడిగినప్పుడల్లా డబ్బు పంపుతుంది... దాని తమ్ముళ్లకు చదువు చెప్పిస్తోంది."

"అదేం గొప్ప మాష్టారూ! ఈ తప్పు తను సమర్థించడం తన ప్రత్యేకత అనుకుంటోందా? అసలు మొదట్నించి అదే తనేదో స్పెషల్ అనుకునేది..." కష్టంగా అన్నాడు కృష్ణారావు.

"నేనొకః చెప్పనా కృష్ణా! తప్పుకు ఒప్పుకూ

## అంకితం



"అమరావతి కథలు" రచించి అద్భుతమైన జ్ఞాపకంగా మిగిలిపోయిన ఆంధ్ర కథా చక్రవర్తి "శ్రీ సత్యం శంకరమంచి" గారి స్మృతికి వినమ్రతతో...

"జలంధర"

అతీతమైన మాటుందయ్యా! ఒకటి ఔన్నత్యం... కొన్ని మెట్లెక్కిన వ్యక్తి పరిస్థితుల ఒత్తిడి వలన దిగ జారలేదు అంతే..."

"ఏమిటిది భ్రమరా!" అంటే...

"..." ఆలోచించు బాబాయ్ నా మీద ప్రేమతో కళ్ళు మూసుకోకు. నేనివ్వలేనిదేదో అతనికి ఆ అమ్మాయి ఇస్తోందని అసూయ పడమంటావా?! అతని లెవెల్‌కు కావల్సిన వ్యక్తి ఆమేనేమో... పోనీ, నేను అలా వుండలేనందుకు బాధ పడమంటావా? ప్రయత్నించినా అలా ఆవగలనంటావా? అనే పిల్లను ఏమనమంటావు?"

కదిలిపోయాడు కృష్ణారావు.

గుండెల్లో ఏదో ముళ్ళ చక్రం గిర్రున తిరిగినట్లైంది.

"ఆనాడు అది తల్లితండ్రి కోసం తల వంచింది. నీ దగ్గరా బయట పడలేదు. పెళ్ళి పేరుతో ఎత్తుకున్న శిలువ ఇంకా దించలేదు...నడుస్తూనే వుంది. ఇదుగో ఈ ఉత్తరం చదువు..."

నలిగిన పాత ఇన్ లాండ్ కవరు... ఆయన చూపించిన పేరా చదువుతున్నాడు కృష్ణారావు.

"నేను ఇస్తున్న గౌరవం మనిషికి కాదు బాబాయి. వివాహం అనే వ్యవస్థకు. చిన్నప్పటి నుంచీ నన్ను భర్త అనే స్థానంలో వుండే వ్యక్తికి ఇవ్వవలసిన గౌరవాలు అతడికుండే హక్కులు, ప్రోటో కాల్స్... వాటిని గురించి నీకు ఇన్జెక్ట్ చేస్తూనే వున్నారు. ప్రతి పూజా, ప్రతి నోమూ, ప్రతి ఉపవాసం... కన్నె మంగళ గౌరి వ్రతం నాటి నుంచి అతని కోసమే అని చెప్పారు... దేవా... అతడు, కనీస


*Diwali Greetings - To Our Well-wishers*

# ONGOLE PUBLIC SCHOOL

*(Co-Educational English Medium School)*

Bhagyanagar - *Ongole* - 523001

CHARACTER CULTURE CURRICULUM
GAUTHAMA
EDUCATIONAL ACADEMY
★ ONGOLE ★

(Affiliated to the council for the Indian School Certificate Examinations, New Delhi)

*Sponsored By*

**GAUTHAMA EDUCATIONAL ACADEMY,**

**ONGOLE.**

# షాక్

శేఖరం ఈ మధ్యనే టి.వి.యస్ కొన్నాడు. దాన్ని మొదటిసారిగా నడిపినప్పుడు అతడనుభవించిన సంతోషం అంతా ఇంతా కాదు. టెన్సింగ్ నార్కే హిమాలయాలు ఎక్కినప్పుడు, రాకేష్‌శర్మ అంతరిక్షంలో తిరిగినప్పుడు కూడా అంత ఆనంద పడి వుండరేమో!? ఇప్పుడు చుట్టుపక్కల ఎక్కడికి వెళ్ళాలన్నా దానిమీదే అతడి ప్రయాణం. మోపెడ్‌ని అందరికీ చూపించాలనే ఉబలాటం కంటే దానిపై తిరగాలనే గుబులే అతడిలో ఎక్కువ.

నాలుగు నెలల క్రితం తండ్రైన తనమిత్రుణ్ణి, ముఖ్యంగా వాడి వంశాంకురాన్ని చూడాలనీ బయల్దేరాడు. అసలెప్పుడో ఈ పని చెయ్యాల్సింది. తను రోజూ ప్రయాణమవడం; ఏదో ఒక కారణంతో ఆగిపోవడం. ఇలా జరుగుతోంది. బండికొన్నాక వాయిదా అన్నమాటే మర్చిపోయాడు. ఝాం మని ఇరవై నిమిషాల్లో అనుకున్న చోటికి చేరుకున్నాడు. సూర్యుడు తన డ్యూటీ అయిపోయిందన్నట్లు పడమటి కొండల్లోకి జారుకున్నాడు.

"హలో! శేఖర్!... ఇన్నాళ్ళకి దయకలిగిందా!" సాదరంగా ఆహ్వానించాడు మిత్రుడు. కుర్చీల్లో కూలబడి ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. మధ్య మధ్య నవ్వులు. మళ్ళీ జోకులు. కుర్చీల్లో ఊగి పోవడాలు. శేఖర్ కుర్చీలోంచి లేచి...

"ఒరేయ్ ఫూల్! ముందు నీ జూనియర్‌ని చూడాలి" అంటూ వరండాలోంచి గదిలోకి నడిచాడు. స్టాండ్ ఉయ్యాలలోని జూనియర్ బుగ్గమీద చిటికేశాడు. ఏదో ఆలోచిస్తున్న ఫోజులో వున్నాడు కుర్రాడు. నీ పిసినారి తనం పోనిచ్చుకున్నావు కాదు. చీకటి పడుతోంది లైట్లెయ్యచ్చు..." నవ్వుతూ అన్నాడు శేఖర్.

"ఓ! సారీ!"

స్విచ్ ఆన్ చేసిన చప్పుడుతో లైటు వెలిగింది. అంతవరకూ యోగిలా వున్న పసివాడు కాళ్ళూ చేతులు వూపుతూ ఆనందంగా కేరింతలు కొడుతున్నాడు. శేఖర్‌కి ఆశ్చర్యమేసింది.

"బల్బు వెలిగితే వీడిదిదే వరస" అన్నాడు మిత్రుడు శేఖరానికి అర్థం కాలేదు.

"అవున్నీకు తెలియదు కదూ! వీడు కోత బాబులే!"

"అంటే......?"

"వీడు పవర్‌కట్‌లో పుట్టాడు. అందుకే ఈ పట్టరాని సంబరం."

శేఖర్ అవాక్కయిపోయాడు.

— మానాప్రగడ ప్రకాశం

బాధ్యతలు విస్మరించినా, క్షమించాలి, సహనంతో సంస్కరించాలి అన్నారే కాని అతణ్ణి ఎలా శిక్షించాలో ఎవరూ చెప్పలేదు. పెళ్ళిలో అప్పగింతలు బట్టలు పెట్టించుకున్న ఏ వ్యక్తీ, అతడు ఇవ్వాళ ఇలా వున్నందుకు కారణం అడగరు... మరి అల్లాంటి మీ అందరూ నేను ఇవ్వాళ ఇలా వుంటున్నందుకు కారణం అడక్కండి... నా సంస్కారం, నేను పెరిగిన వాతావరణం, నా పద్ధతి. నాకు అతని మీద విముఖత్వం, జాలి కలిగిస్తున్నాయే కానీ, అమర్యాద పరచడం తెలియచెప్పలేదు... 'ఎందుకు సహిస్తున్నావు?' అని అడిగే మీరెవ్వరూ హసించక నేనెదురు తిరిగితే నాకు ఏ రకమైన సహాయం చెయ్యరని నాకు తెలుసు... కృష్ణకు నేనెంత ఎక్కువో మీకు తెలుసు..."

కృష్ణారావుకు గుండెల్లో ఏదోమంట... ఆపై అక్షరాలు చదవలేకపోయాడు. "సర్వం వదిలి నా దగ్గరకు రా భ్రమరా!" అనగలడా తను మాత్రం... మళ్ళీ తిరిగి వెళితే తన గూడు, తన ఇల్లాలు, తన బాధ్యతలు... కవరు మడిచి మళ్ళీ తిరిగి, మళ్ళీ మడిచి ఆలోచిస్తున్నాడతను.

"అందుకే అది మోస్తోంది శిలను కదయ్యా. ఈ వివాహం అనే సాంఘిక బాధ్యతను... దీన్ని గౌరవిస్తున్న ఆ సంస్కారవంతురాలికి సంఘం ఏమిస్తోంది కన్నీళ్ళు, అమర్యాదలు తప్ప? దాని తల్లితండ్రి, అత్తమామ అందరూ భ్రమరదే తప్పంటున్నారు. దీనికి అణిగీ మణిగీ వుండటం రాదంటున్నారు. తమందర్నీ మించి అది ఎదిగిపోయిందని ఒప్పుకోడానికి ధైర్యం, విచక్షణా లేక దాని మీద నిందేసి, దిగజారుద్దామని చూస్తున్నారు... అసలది ఎందుకు డబ్బు పంపాలి? అని నువ్వన్నావు!" ఎవడి కోసం చేస్తుంది? కట్టుకున్నాక... అంటున్నాడు సొంత తండ్రి. దాని దుఃఖానికి బాధకు కేవలం భర్తే కారణం అనలేము..."

"పోనీ విడాకులు..."

"తీసుకోనందయ్యా! అయినా విడాకులు, విస్తరాకులవల్ల దానికి ఏం లాభం చెప్పు. దాని గుండెల్లో మొగవాడిచ్చే సాంఘిక భద్రత, జీవన వాంఛ చంపేశాడయ్యా అతడు... నేనే అప్పుడప్పుడు వెళ్లి చూసొస్తాను దాన్ని... దాని పద్ధతి దానిదే..."

"మాస్టరూ... భ్రమర అడ్రసు..." కవరు విప్పుతూ అన్నాడు కృష్ణారావు."

"ఒద్దు కృష్ణా! నువ్వుదానికెంత ఎక్కువో నాకు తెలుసు... మొగవాడివి... నీకు దాని పునః పరిచయం మనశ్శాంతి ఇస్తుందేమో కానీ, దాని స్థితిలో నీ ఆరాధన దాన్ని ఆవేదన పెడుతుంది. దాని భావాలు దాచుకోలేక, చెప్పుకోలేక... ఒద్దు... భ్రమరను అలా శిక్షించవద్దు మన ప్రేమతో కృష్ణా!"

"మాస్టారూ!" అతని గొంతులో ఉద్వేగం... ఎంత అర్థం చేసుకున్నా పితృహృదయం.

"భ్రమరలాంటి ఆడపిల్ల వుండాలని కోరుకునే వారు అందరూ దాని చిన్నప్పుడు. కానీ ఈ ఊరు, ఈ దేవుడు, దాని వాళ్లు. దాన్ని కాపాడుకోడానికి ఏం చేస్తున్నాం?! ఆడదాని దుఃఖం కృష్ణమ్మ భరించాల్సిందే కృష్ణా!" మెల్లిగా అన్నారు మాస్టారు.

"అందరు ఆడవాళ్లూ భ్రమరలు కారు మాస్టారూ... పెళ్లి పేరుతో మొగవాళ్లు పడే హింస..." కృష్ణారావుకు జ్ఞాపక మొచ్చింది తన మనశ్శాంతి లేని పన్నెండు గదుల ఇల్లు.

"అవును కృష్ణా! కృష్ణానది పిల్ల కాలవలన్నీ ఉత్తర వాహినులౌతాయా..."

ఒక్కసారి అతని కళ్లముందు ఆ అద్భుత దృశ్యం. ఉత్తర వాహిని కృష్ణ.... అక్కడ కృష్ణ ఎంత ఒద్దికగా, అందంగా, అద్భుతంగా వుంటుంది? కొండల గుండెల మధ్యగా.. అడివి తల్లి పాపడి చేరులా కృష్ణమ్మ.

కానీ ఆ శిథిలాయాలు, ఆ అడవి పూవుల మధ్య చిక్కడిపోయిన, వెన్నెల చాలర మధ్య మెరిసే పిచ్చి కృష్ణమ్మ అందాలు ఎవరికి కావాలి?! అరుదైన ఆ ప్రత్యేకత... అది భరించడం. ఎంత కష్టం?!

మెల్లిగా చెయ్యెత్తి దణ్ణం పెట్టాడతను.

అది కనబడని ఉత్తరవాహినీ దేవికో, దానివెనకాల సర్వేశ్వరత్వానికో, ఆ రెండూ ప్రతిఫలించిన స్త్రీ మూర్తికో.... ఆ అమరేశ్వరుడికే తెలియాలి!! "రండి మాస్టారూ వెడతాం" కృష్ణను వదిలి లేచారిద్దరూ.

## కెరటాలనుంచి ఒకపాఠం

ఎంతోకాలంగా...
తీరాన్ని దాటాలని,
కెరటాలు
చేసిన ప్రయత్నమే—
ఉప్పెన!

—ఎల్.భూదేశ్వర్ రావ్